


ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
15-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 136

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



మా పాఠకులకు, రిపోర్టర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

**సంక్రాంతి శుభాకాంక్షలు**

**సంక్రాంతి సందర్భంగా గురువారం కార్యాలయమునకు సెలవు. కావున శుక్రవారం ఎడిషన్ వెలువడదు. పునర్దర్శనం శనివారం**



# మహిళా ఐఏఎస్‌పై అసత్య కథనాలు

## అందుకే చట్టప్రకారం విలేకర్ల అరెస్ట్

- విచారణకు రమ్మంటే పారిపోతే ఎలా
- రాత్రికి రాత్రే ఫ్లైట్ టిక్కెట్ చేసుకుని పరారీ
- అందుకే ఇద్దరిని అరెస్ట్ చేశాం..వివరాలు త్వరలో వెల్లడిస్తాం
- మీడియాతో నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఒక మహిళా ఐఏఎస్ అధికారిపై వ్యక్తిగత విమర్శలు చేసిన వ్యవహారంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఈ కేసులో మీడియా ప్రతినిధుల

2లో

## అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం

రాష్ట్రంలో ఎమర్జెన్సీ తలపిస్తున్న కాంగ్రెస్ పాలన

అరెస్టులను ఖండించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

## కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన ప్రధాని నరేంద్ర మోదీ

- కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు
- ప్రపంచవ్యాప్తంగా తమిళులకు శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ



## సంగారెడ్డి జిల్లాలో దారుణం

- ఉరితాళ్లుగా చైనా మాంజా
- బైకర్ మెడకు తగిలి కోసుకున్న మెడ
- తీవ్రగాయంతో మృతి చెందిన వ్యక్తి




**సంగారెడ్డి, ప్రభాత సూర్య :** సంగారెడ్డి మండలం పసల్వాడి గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. చైనా మాంజా మెడకు తగిలి గొంతు కోసుకుపోవడంతో ఓ ద్విచక్రవాహనదారుడు ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని బిహార్ కి చెందిన అద్వైక్‌గా గుర్తించారు పోలీసులు. కొంతకాలంగా అతడు పసల్వాడిలోని ఓ పరిశ్రమలో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. బుధవారం అతను బైక్‌పై వెళ్తుండగా చైనా మాంజా రోడ్డుకు అడ్డంగా వెళాడుతోంది. అది కంటికి కనిపించకపోవడంతో ఒక్కసారిగా అతని గొంతుకు చుట్టుకుని కోసేసింది. ఈ ప్రమాదంలో తీవ్ర రక్తస్రావంతో బాధితుడు ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే అతడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించినా ఫలితం లేకుండా పోయింది.

2లో

## దాడులకు అమెరికా రెడీ!

- ఖతార్ సైనికస్థావరం నుంచి బయల్దేరిన సైనికులు
- ఇరాన్‌లో మరింత ఉధృతమైన నిరసనలు
- 2,571కు పెరిగిన మరణాలు
- ఆందోళనకారులపై ఖమేనీ ప్రభుత్వం కాస్తయినా దయ చూపాలి
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సూచన







## కేసీఆర్‌ను విమర్శించడానికి మేం అవసరం లేదు..

- ఆమె చాలు: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆరోపణ
- కేసీఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నామన్న మంత్రి
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి

బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శించేందుకు తాము అవసరం లేదని, ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరిపోతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు. అప్పులు తీరుస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

2లో

## తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి



- ఎపిలో పలు ప్రాంతాల్లో కోడి పందాలు
- భారీగా తరలిచ్చిన తెలుగు రాష్ట్రాల వీక్షకులు
- ఎల్ఇడి స్క్రీన్‌లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు
- ఎమ్మెల్యేలు, ఎంపీలు తదితర నేతల రాకతో హడావిడి

2లో

## ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

### పండగపూట కక్షసాధింపు చర్యలు తగవు

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని సర్కారు.. పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగటం సిగ్గుచేటు అని విమర్శించారు. మీ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తారా అని మండిపడ్డారు. ఇళ్లల్లో చొరబడి

2లో



## భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

- సంప్రదాయ ముగ్గుల పోటీలు..ఎడ్ల బండ్లపై ఊరేగింపు
- స్థానిక చిన్నారులకు ఆటల పోటీలు..పాల్గొన్న దేవాన్ష్
- గంగిరెద్దుల విన్యాసాలతో సందడిగా నారావారి పల్లె

**కుప్పం, ప్రభాత సూర్య :** సంస్కృతి, సంప్రదాయలు చాటి చెప్పేలా నారావారిపల్లిలో భోగి పండగ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ భోగి వేడుకల్లో సీఎం చంద్రబాబు నాయుడు కుటుంబసమేతంగా పాల్గొంటున్నారు.

# భోగి వేడుకల్లో పాల్గొన్న చంద్రబాబు కుటుంబం

(మొదటి పేజీ తరువాయి)

తన స్వగ్రామం నారావారిపల్లిలో సంక్రాంతి సంబరాలు జరుపుకునేందుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు మంత్రి నారా లోకేశ్ స్వగ్రామానికి చేరుకున్న సంగతి తెలిసిందే. నాలుగు రోజులపాటు వీరు స్వగ్రామంలోనే ఉండి.. సంక్రాంతి సంబరాలు జరుపుకోనున్నారు. మంగళవారం ఉదయం స్వగ్రామంలో ఏర్పాటు చేసిన.. ముగ్గుల పోటీలను సీఎం సతీమణి నారా భువనేశ్వరితోపాటు నారా బ్రాహ్మణి పరిశీలించారు. లాగే చిన్నారులకు ఆటల పోటీలు.. మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్గ ÷ట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ తదితర క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో భారీగా బాలురు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామస్తుల నుంచి అర్జీలను సీఎంతోపాటు ఆయన తనయుడు, మంత్రి నారా లోకేశ్ స్వీకరించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా వారికి తండ్రి తనయులు భరోసా ఇచ్చారు. ఇక మంగళవారం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సైతం సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. నాలుగు రోజులపాటు ఈ సంబరాల్లో పాల్గొని సీఎం చంద్రబాబు నాయుడు తిరిగి అమరావతికి చేరుకోనున్నారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్ట్ దుర్మార్గం

(మొదటి పేజీ తరువాయి)

అర్ధరాత్రి వేళ అరెస్టులు చేయడానికి వాళ్లేమైన తీవ్రవాదులా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీశ్‌రావు అన్నారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని అన్నారు. జర్నలిస్టుల అరెస్టులు, మీడియా- డిజిటల్ మీడియాపై సిట్లతో ఎవర్ని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. మీ స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ? అని ప్రశ్నించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టుర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అరెస్టు చేయగా.. మరో ఇద్దరు రిపోర్టర్లను సైతం అదుపులోకి తీసుకున్నారు. మహిళా ఐఏఎస్, మంత్రి వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం.. ఈ మేరకు జర్నలిస్టులను అరెస్టు చేశారు.

# కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన ప్రధాని నరేంద్ర మోదీ

(మొదటి పేజీ తరువాయి)



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పొంగల్ వంటకం తయారు చేశారు. ఢిల్లీలోని కేంద్ర మంత్రి మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పొంగల్ వండి, గోవులకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పొంగల్ పండుగ సందర్భంగా తమిళనాడు ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తమిళులకు మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రాష్ట్ర రైతులను, తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించారు. పొంగల్ పండుగ తమిళుల గొప్ప సంప్రదాయానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. "ప్రియమైన భారతీయులారా, వణక్కం. పొంగల్ సందర్భంగా మీకు, మీ కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను" అని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో దారుణం

(మొదటి పేజీ తరువాయి)

మాంజా గొంతుకు లోతుగా కోసుకోవడంతో అద్వైక్ మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. చైనా మాంజా వల్ల మనుషులు, పక్షులు, జంతువులు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఇప్పటికే నిపుణులు హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ చైనా మాంజా విక్రయాలు కొనసాగుతుండటంతో అనేక మంది గాయపడుతున్నారు. కాగా.. తెలంగాణలో చైనా మాంజా విక్రయం, వినియోగం, రవాణా పూర్తిగా నిషేధించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో పోలీసులు ముమ్మరంగా దాడులు నిర్వహించారు. ఈ క్రమంలో హైదరాబాద్‌లో రూ.1.24కోట్ల విలువైన చైనా మాంజా స్వాధీనం చేసుకున్నారు. చైనా మాంజా విక్రయిస్తున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసిన పోలీసులు దాదాపు 143 మందిని అరెస్టు చేశారు. వేలాదిగా బాబిన్లను పట్టుకున్నారు. అటు సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లోనూ పోలీసులు తనిఖీలు చేసి.. చైనా మాంజా విక్రయిస్తున్న వారిపై కేసులు నమోదు చేశారు. చైనా మాంజాను పూర్తిగా నిషేధించాలని.. ఎక్కడైనా ఈ మాంజాను విక్రయించినా, వినియోగించినా సమాచారం ఇవ్వాలని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

### ఫైరింజన్ల రాకతో తప్పిన ముప్పు

**హైదరాబాద్:** హైదరాబాద్‌లో మరోసారి భారీ అగ్ని ప్రమాదం కలకలం రేపింది. మంగళవారం రాత్రి కూకట్‌పల్లి రాజీవ్ గాంధీ నగర్‌లోని ఓ గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గ్యాస్ రీఫిల్లింగ్ జరుగుతున్న సమయంలో గ్యాస్ లీక్ కావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఘటన విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. ఫైరిరజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా శ్రమించారు. మంటలు ఒక్కసారిగా ఉవ్వెత్తున ఎగిసిపడటంతో పరిసర ప్రాంతాల్లో తీవ్ర భయాందోళన నెలకొంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గ్యాస్ రీఫిల్లింగ్ సెంటర్ సమీపంలోని ప్రజలను అధికారులు వెంటనే ఖాళీ చేయించారు. ఈ ఘటనలో ప్రాణాపాయం తప్పినట్లు అధికారులు తెలిపారు. అయితే ఆస్తి నష్టం ఎంత మేరకు జరిగింది అనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గల అసలు కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# అర్ధరాత్రి జర్నలిస్టుల అరెస్ట్ దారుణం



**హైదరాబాద్, ప్రభాత సూర్య :** సంక్రాంతి పండుగవేళ జర్నలిస్టులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఖండించారు. తెలంగాణలో ఈ కాంగ్రెస్ పాలన అనుక్షణం ఎమర్జెన్సీని గుర్తుచేస్తోందని విమర్శించారు. తెలంగాణ డీజీపీ జర్నలిస్టులను నేరస్తులలా ట్రీట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. మీరు ముందుగా వారికి నోటీసులు జారీచేసి విచారణకు పిలువాల్సిందని కేటీఆర్ అన్నారు. రాత్రిపూట జర్నలిస్టుల ఇళ్లపై దాడిచేసి సబబు కాదని తప్పుపట్టారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని తాను డిమాండ్ చేస్తున్నానన్నారు. వారిపై ఏమి నాన్‌బెయిలబుల్ సెక్షన్‌ల కింద కేసులు నమోదు కాలేదని, అలాంటప్పుడు తెలంగాణ పోలీసులు జర్నలిస్టులను, వారి కుటుంబాలను ఎందుకు అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ప్రశ్నించారు. జర్నలిస్టులను వెంటనే విడుదల చేసి వారి విషయంలో చట్టపరంగా నడుచుకోవాలని తాను డీజీపీని కోరుతున్నానని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి, ఆ పార్టీకి నీచ నాయకత్వానికి అనుగుణంగా మురికి రాజకీయాలు చేయవద్దని ఆయన సూచించారు. అసలు ఈ విషయాన్ని లీక్ చేసింది ఎవరు..? మిస్టర్ 30 పర్సెంట్ సపోర్టు లేకుండా ప్రభుత్వ అనుకూల టీవీ ఛానెల్ ఈ అంశాన్ని ప్రసారం చేసిందని మీరు భావిస్తున్నారా..? అని ప్రశ్నించారు.

## ఉత్సాహంగా సాగిన కైట్ ఫెస్టివల్

### పరేడ్ గ్రౌండ్‌లో సందడిగా ఎగిరిన పతంగులు

### నోరూరించేలా స్వీట్ స్టాల్స్

హైదరాబాద్: సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్ వేదికగా 'అంతర్జాతీయ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్ 2026' ప్రారంభమైంది. రంగురంగుల పతంగులతో భాగ్యనగర ఆకాశం ఒక అద్భుతమైన కాన్వాస్‌లా మారిపోయింది. తెలంగాణ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలో ప్రపంచం నలుమూలల నుంచి కైట్ ఫ్లయర్స్ తరలివచ్చారు. రష్యా, పోర్చుగల్, సింగపూర్, శ్రీలంక, థాయిలాండ్, ఉక్రెయిన్, వియత్నాం, జపాన్, ఇటలీ, ఫ్రాన్స్, కెనడా, ఆస్ట్రేలియా వంటి 19 దేశాల నుండి 40 మంది నిపుణులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్నారు. అలాగే భారత దేశంలోని 15 రాష్ట్రాల నుండి 55 మంది జాతీయ స్థాయి కైట్ ప్లేయర్స్ పాల్గొని వైవిధ్యమైన పతంగులను ఎగురవేస్తున్నారు. భూమి నుండి ఆకాశానికి రంగురంగుల సందేశాలు పంపుతున్నారా అన్నట్టుగా గ్రౌండ్ అంతా పతంగులతో నిండి పోయింది. డాల్ఫిన్లు, కార్టూన్ క్యారెక్టర్లు, డ్రాగన్లు, భారీ ఆకారాల్లో ఉన్న గాలిపటాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. ఈ సందర్భంగా హైదరాబాద్ కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది.

# తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి

విజయవాడ,జనవరి14(ఆర్ఎన్ఎ):తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి కొనసాగుతోంది. వేడుకల్లో భాగంగా ఏపీలోని పలు ప్రాంతాల్లో కోడిపందేలు జోరుగా మొదలయ్యాయి. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు, పోలవరం, కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల్లో బరుల వద్ద సందడి వాతావరణం నెలకొంది. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం పెదఅమిరంలో కోడిపందేలను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు, ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, హైదరాబాద్ మాజీ మేయర్ తీగల కృష్ణారెడ్డి తదితరులు తిలకించారు. బరుల వద్ద పందెం రాయుళ్లు, వీక్షకులతో కోలాహలం నెలకొంది. సంప్రదాయంగా భావించే ఈ కార్యక్రమాలు ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఏలూరు, కాకినాడ, అనకాపల్లి తదితర ప్రాంతాల్లో పెద్దఎత్తున జరుగుతున్నాయి. చాలా ప్రాంతాల్లో కోడి పందేలకు బరులు ముస్తాబయ్యాయి. ఈ పందేలను చూసేందుకు దూరప్రాంతాల ప్రజలు సైతం పెద్దఎత్తున తరలివస్తున్నారు. బరుల్లో ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటుచేశారు నిర్వాహకులు. అయితే.. గతంలో లాగానే ఈసారి కోట్ల రూపాయల్లో పందేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కోనసీమ జిల్లా అమలాపురంలో కోడిపందేలు, గుండాటలు ప్రారంభమయ్యాయి. ప్రతి గ్రామంలోనూ కోడిపందేలు, గుండాటలు ఏర్పాటయ్యాయి. 'మూడు బరులు.. ఆరు బోర్డులు' అన్నట్లు నిర్వాహకులు ఏర్పాట్లుచేశారు. జిల్లా వ్యాప్తంగా దాదాపు 150కిపైగా కోడిపందేల బరులు ముస్తాబయ్యాయి. గుడివాడ నియోజకవర్గంలో సంక్రాంతి కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతున్నాయి. కోడిపందేలు, కోత ముక్కలో లక్షలాది రూపాయలు చేతులు మారుతున్న పరిస్థితి. బరులు జాతరను తలపిస్తున్నాయి. హోరాహోరీగా కోడి పందేలు జరుగుతున్నాయి. కోడి పందేలను చూసేందుకు జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గుడివాడ రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల్లో బరులను ఏర్పాటుచేశారు. ఏలూరు జిల్లా కైకలూరు నియోజకవర్గంలో కోడి పందేలు జోరుగా మొదలయ్యాయి. కైకలూరు మండలం భుజబలపట్నంలో ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటుచేసి మరీ కోడిపందేలను నిర్వహిస్తున్నారు. ఈ పందేలను ఎమ్మెల్సీ జయమాంగళ వెంకటరమణ తిలకించారు.కాకినాడ జిల్లా పెద్దాపురం, జగ్గంపేట నియోజకవర్గాల్లో కోడిపందేలు ప్రారంభమయ్యాయి. బరుల్లో భారీ లైవ్ స్క్రీన్లను ఏర్పాటుచేయడంతో పాటు నాయకులు, ప్రజలు కూర్చుని చూసేందుకు బరిచుట్టూ స్టేజ్‌ను నిర్వాహకులు ఏర్పాటుచేశారు.

# దాడులకు అమెరికా రెడీ!

న్యూఢిల్లీ: ఇరాన్‌తో వాణిజ్యంచేసే దేశాలపై పాతిక శాతం సుంకాలువేసి టారిఫ్‌ల కొరడా ఝళిపించిన ట్రంప్ సేన హఠాత్తుగా సుంకాల మాటెత్తకుండా సైన్యంతో దండెత్తబోతోందన్న వార్త సంచలనం సృష్టిస్తోంది. దీనికి బలం చేకూర్చేలా ఖతార్‌లోని అమెరికా సైనిక స్థావరం నుంచి పెద్దసంఖ్యలో బలగాలు ఇరాన్ దిశగా కదులుతున్నట్లు వార్తలొచ్చాయి. అయితే తమ బలగాలపై ఇరాన్ దాడి చేయొచ్చనే ముందస్తు అంచనాతోనే తమ సైన్యాన్ని స్థావరం నుంచి వేరే ప్రాంతానికి తరలిస్తున్నామని, దాడి ఉద్దేశం తమకు లేదని అమెరికా అధికారి ఒకరు చెప్పారు. అయితే, ఆందోళనకారులపై కాల్పులు జరిపితే కన్నెర్ర జేస్తానని ఇప్పటికే ప్రకటించిన ట్రంప్.. ఇప్పుడు ఏకంగా తమ స్థావరం మీదనే ఇరాన్ దాడులకు దుస్సాహసం చేస్తే చూస్తూ ఊరుకోబోడని, ఇరాన్ కంటే ముందే దాడులతో విరుచుకుపడతాడని అంతర్జాతీయ యుద్ధరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు ఇరాన్‌లో ఆందోళనలు మరింత ఉధృతమయ్యాయి. తొలుత వందల్లో కన్పించిన మరణాలు ఇప్పుడు వేలల్లో తేలుతున్నాయి. అయతొల్లా అలీ ఖమేనీ ప్రభుత్వం పరిపాలనా బాధ్యతల నుంచి తప్పుకోవాలంటూ మొదలైన ఆందోళనల్లో, పోలీసులతో ఘర్షణల్లో ఇప్పటిదాకా 2,571 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయిన వారిలో 2,403 మంది ఉద్యమకారులు కాగా 147 మంది పోలీసులు ఉన్నారు. ఉద్యమంలో పాల్గొనని, అభంశుభం ఎరుగని 12 మంది చిన్నారులు, 9 మంది పౌరులు సైతం ఈ ఘర్షణల్లో చనిపోయారని అమెరికా కేంద్రంగా పనిచేసే ' ది హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజె న్సీ' బుధవారం ప్రకటించింది. ఉద్యమాన్ని ఉక్కు పాదంతో అణచేస్తున్న ప్రభుత్వం ఇప్పటిదాకా 18,100 మందిని నిర్బంధంలోకి తీసుకుంది.

**దీటుగా బదులిస్తాం..**

దాడులు చేస్తామని బెదిరిస్తున్న అమెరికాకు దీటుగా బదులిస్తామని ఖమేనీ ప్రభుత్వం పునరుద్ఘాటించింది. ఈ మేరకు ఖమేనీ సలహాదారు అలీ షామ్‌ఖానీ 'ఎక్స్'లో ఒక పోస్ట్‌పెట్టారు. "గతంలో ఇరాన్ అణు స్థావరాలపై దాడులు చేశామని ప్రగల్భాలు పలికే ట్రంప్.. మేం మీ అల్ ఉదేయిద్ స్థావరంపై క్షిపణులతో దాడి చేసి వినాశనం సృష్టించిన విషయాన్ని ఎందుకు మర్చిపోతున్నారు?. ఆనాటి మా దాడి మా సంకల్పం, సామర్థ్యాలకు బలమైన నిదర్శనం" అని ఆయన వ్యాఖ్యానించారు.

**స్టార్‌లింక్ నుంచి ఉచిత ఇంటర్నెట్ సేవలు**

ఉద్యమకారులపై పోలీస్‌ల దమనకాండతో రక్తసిక్తమవుతున్న ఇరాన్‌లో వాస్తవ పరిస్థితులు ఇంటర్నెట్, ఫోన్ సేవలు నిలిచిపోవడంతో ఎప్పటికప్పుడు తెలిసే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో ఎలాన్ మస్?కకు చెందిన స్టార్‌లింక్ సంస్థ ఉచితంగా ఉపగ్రహ ఇంటర్నెట్ సేవలు అందిస్తోందని ఉద్యమకారులు బుధవారం వెల్లడించారు. అయితే ఈ వార్తలను స్టార్‌లింక్ ఇంకా అధికారికంగా ధృవీకరించలేదు. "టెహ్రాన్ ఫోరెన్సిక్ వైద్య కేంద్రం వరండాలో వరసబెట్టి మృతదేహాలు పడి ఉన్నాయి. ఇలాంటి దారుణోదంతాలను బయటి ప్రపంచానికి తెలియజేయాలంటే కనీసం ఇంటర్నెట్ సదుపాయం ఉండాలి. ఈ విషయంలో స్టార్‌లింక్ పాత్ర కీలకం" అని ఇరాన్‌లోని మెహ్దీ యాహ్యానిజాద్ అన్నారు. ఇరాన్‌ను వీడాలన్న భారత్.

# వ్యక్తిత్వ హననం జరిగితే సహించం

### వ్యక్తులు, కుటుంబాలపై తప్పుడు వార్తలు సరికాదు

### మహిళా ఐఏఎస్ కేసుపై డిజిపి శివధర్ రెడ్డి స్పందన

హైదరాబాద్,జనవరి14(ఆర్ఎన్ఎ): చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి హెచ్చరించారు. మహిళా ఐఏఎస్ అధికారి గౌరవానికి భంగం కలిగించేలా ఓ టీవీ ఛానల్, యూట్యూబ్ ఛానళ్లలో కథనాలు ప్రసారమైన నేపథ్యంలో డీజీపీ స్పందించారు. 'సోషల్ మీడియా అత్యుత్సాహంపై గతంలోనే హెచ్చరించాం. సోషల్ మీడియా పేరుతో వ్యక్తిత్వ హననం చేస్తే చర్యలు తప్పవు. వ్యక్తులు, కుటుంబాల గురించి తప్పుడు వార్తలు వేయవద్దు. వ్యక్తిగత అంశాలపై ఫేక్ న్యూస్ ప్రచారం చేయకూడదని పేర్కొన్నారు. సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న వ్యక్తిత్వ హననంపై డీజీపీ శివధర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు గతంలోనే తమ విధానాన్ని వెల్లడించినట్లు గుర్తు చేశారు. డీజీపీగా బాధ్యతలు చేపట్టిన అక్టోబర్ ఒకటో తేదీన జరిగిన విలేకరుల సమావేశంలో.. సోషల్ మీడియా వినియోగంపై మార్గనిర్దేశర చేస్తూ, చట్ట పరిమితులను దాటి వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశానని పేర్కొన్నారు. సోషల్ మీడియా పేరుతో ఎవరైనా వ్యక్తిత్వ హననం చేయడం, ఇతరుల శీలానికి భంగం కలిగించడం, క్యారెక్టర్ అసాసినేషన్‌కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడితే తప్పకుండా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తమ విధానంగా తెలియజేశానన్నారు. అలాగే ఇతర వ్యక్తుల గురించి, వారి కుటుంబ సభ్యుల గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం, అసత్య ఆరోపణలు చేయడం, ఫేక్ న్యూస్‌ను సర్కులేట్ చేసి వ్యక్తిగత జీవితాల్లో జోక్యం చేసుకోవడం అనుమతించబోమని మరోమారు స్పష్టం చేశారు. చట్టానికి లోబడి, నిర్మాణాత్మక విమర్శలు, అభిప్రాయాలు వ్యక్తం చేసుకోవడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని డిజిపి అన్నారు .అయితే ఆ పరిమితులను దాటి, సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేస్తూ అబద్దాలు ప్రచారం చేస్తే మాత్రం సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఐ-ప్యాక్ సంస్థపై ఇడి దాడులు

### హైకోర్టులో టిఎంసి పిటిషన్ తిరస్కరణ

కోల్‌కతా: ఐ-ప్యాక్ సంస్థపై ఇటీవల జరిపిన దాడుల్లో తమ పార్టీ ఫైళ్లు, ఎన్నికలకు సంబంధించిన డేటాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టరేట్ సీజ్ చేసిందంటూ తృణమూల్ కాంగ్రెస్ వేసిన పిటిషన్‌ను కోల్‌కతా హైకోర్టు బుధవారం నాడు డిస్పోజ్ చేసింది. సుప్రీంకోర్టులో ఇదే తరహా పిటిషన్ వేసినట్టు ఈడీ చెప్పడంతో ఆ సంస్థ వేసిన పిటిషన్‌పై విచారణను హైకోర్టు వాయిదా వేసింది. ఈడీ వేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం గురువారం నాడు విచారణ జరుపనుంది. టీఎంసీకి సంబంధించిన ఎలాంటి డేటాను తాము సీజ్ చేయలేదని కోల్‌కతా హైకోర్టులో విచారణ సందర్భంగా ఈడీ తెలిపింది. కస్టడీలోకి తీసుకోని సామగ్రిని సురక్షితంగా ఉంచాలనడం ఏమిటని ప్రశ్నించింది. ఇది డేటా భద్రతకు సంబంధించిన అంశమే అయితే ఇందుకు సంబంధించిన విజ్ఞప్తిని తాము కట్టుబడి ఉంటామని, ఈడీ ఎలాంటి డేటాను స్వాధీనం చేసుకోలేదని, ఇందుకు భిన్నంగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీనే ఆ డేటా తీసుకువెళ్లారని తెలిపింది. తమ తనిఖీలతో తృణమూల్ కాంగ్రెస్‌కు అసలు సంబంధమే లేదని వివరించింది. కాగా, ఎన్నికలకు సంబంధించిన తమ పార్టీ డేటాను ఈడీ సీజ్ చేసినందున ఆ డేటాకు భద్రత కల్పించాలని కోర్టును టీఎంసీ కోరింది.తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల వ్యూహకర్త, ఐ-ప్యాక్ చీఫ్ ప్రతీక్ జైన్ నివాసంపై ఈడీ ఇటీవల దాడులు జరిపింది.

# మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు




**చౌటుప్పల్.జనవరి 14. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపాలిటీ లో 16వ వార్డు చెరుకు బావి కాలనీ,తంగేడు పెల్లి కాలనీలలో అఖిల భారత మహిళా సంఘం, డివైఎఫ్ఐ ,ఎస్ఎఫ్ఐ, చౌటుప్పల్ మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా బుధవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా కోశాధికారి ఎండి పాషా హాజరై మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని రాజకీయంగా, ఆర్థికంగా పురుషులతో పాటు సమానంగా ఎదగాలని అన్నారు. మహిళలు పోరాడే హక్కు, ఉద్యోగం చేసే హక్కు ప్రభుత్వం కల్పిస్తుందని హక్కుల సాధన కోసం పోరాటంలో మహిళలు ముందుండాలని కోరారు. ఏ ఉద్యమమైన మహిళలు ముందున్నప్పుడే సాధించుకున్నామని గుర్తు చేశారు. దేశంలో మనువాదం మహిళా హక్కులను అణిచివేస్తుందని తెలిపారు. మనువాదం వ్యతిరేకంగా మహిళలు ముందుండి పోరాడాల్సిన సమయం వచ్చిందని రాజకీయంగా మహిళలు రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిఎంపి ఎస్ జిల్లా గౌరవాధ్యక్షులు బండారు నరసింహ, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, మహిళా సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు బత్తుల జయమ్మ,డివైఎఫ్ఐ నాయకులు దాసరి శివ, ఎస్ఎఫ్ఐ మున్సిపల్ అధ్యక్షులు దాసరి ప్రకాష్, నాయకులు సిలువేరు జంగయ్య,చీకూరి ఈ దయ, కొంగరి కనకయ్య, బొడ్డు రాజు,రాములు, పంతంగి సోమరాజ్, వీరమల్ల యాదయ్య, యాదమ్మ,సంధ్య,ఎల్లంకి సైదులు,బండారు విక్రమ్, నాగమణి, వెన్నెల,ధనమ్మ, మహిళలు పాల్గొన్నారు.



# బీసీ కమిటీ హాల్‌ను పంచాయతీ కార్యాలయంగా మార్చొద్దు

## సర్పంచికి బీసీ నాయకుల వినతి

**ఆలేరు, జనవరి 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని బీసీ కమిటీ హాల్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంగా మార్చే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరుతూ గ్రామ బీసీ సంఘాల నాయకులు బుధవారం సర్పంచ్ గ్యార కవిత సంపత్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా బీసీ సామాజిక వర్గాల సమావేశాలకు, విద్యార్థుల చదువులకు ఈ కమిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా బీసీల సామాజిక భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని అనుకోవడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల వెనుకబడిన వర్గాల ప్రజలు తమ సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వేదిక లేకుండా పోతుందని, ఇది బీసీల మనోభావాలను దెబ్బతీయడమేనని వారు పేర్కొన్నారు. ఒకవేళ బలవంతంగా భవనాన్ని మార్చాలని చూస్తే గ్రామస్థులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉదరి రాములు, మాజీ వార్డ్ మెంబర్ చింతకింది మల్లేష్, మైల శ్రీశైలం, లక్ష్మయ్య, పుట్ట పవన్, గంగాధరి సుధీర్ కుమార్, బొడ్డు సత్తయ్య, బండి శ్రీనివాస్, బొడ్డు మహేందర్, బొప్పాపురం వెంకటేష్, మైల ఆంజనేయులు, పిల్లిట్ల శేషాద్రి, పుట్ట సురేష్, భయ్యా వెంకటేష్, మైల నాగరాజ్, ఆలేటి సాగర్, మైల సంపత్,యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





# గంగారెద్దుల విన్యాసాలతో కిక్కిరిసిన శిల్పారామం....

## శిల్పారామంలో సందర్శకులను ఆకట్టుకుంటున్న సంక్రాంతి సంబరాలు...


మాదాపూర్ ప్రభాత సూర్య : శిల్పారామం మాదాపూర్ లో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. గంగిరెద్దుల విన్యాసాలు, హరిదాసుల కీర్తనలు, బుడబుక్కల, జంగమదేవరుల , ఎరుకలసాని, పిట్టలదొర మొదలైన వారి జానపద కళారూపాలు అన్ని శిల్పారామం లో కొలువుతీరి ఉన్నారు. సందర్శకులు కళారూపాలు ఆదరిస్తున్నారు. సెల్ఫీ లు , ఫోటోలు , వీడియోలు తీసుకుంటున్నారు. ఈరోజు బాగు పండుగ పురస్కరించుకొని చిన్న పిల్లలందరికీ భోగిపళ్ళ ఉత్సవం నిర్వహించడం జరిగింది.శ్రీమతి తాడేపల్లి సుబ్బలక్ష్మి బృందం సంక్రాంతి పాటలు అలరించాయి, శ్రీమతి రేణుక ప్రభాకర్ శిష్య బృందం"గోదా కళ్యాణం" , శ్రీ వాసుదేవ రావు బృందం "పాతాళ భైరవి" సురభి నాటకం ఎంతగానో ఆకట్టుకుంది.

# అల్లందేవిచెర్వు ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 14(ప్రభాత సూర్య):** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ తరపున ప్రచారం చేసిన ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఇరుగుదిండ్ల భాస్కర్ నాటి ప్రచారంలో భాగంగా అల్లందేవిచెర్వు గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల భవనము కేవలం ఒకే ఒక గది ఉండడం వలన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు ఈ ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లల్ని పంపించడానికి నిరాకరిస్తున్నారని సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ భాస్కర్ దృష్టికి తీసుకువెళ్లగానే ఆరోజు ప్రచారంలో భాగంగా మాట్లాడిన ఈఎల్వి ఫౌండేషన్ చైర్మన్ భాస్కర్, సర్పంచ్ ఎన్నికలలో అల్లందేవి చెర్వు గ్రామంలో సుర్వి సౌజన్య రాజు గౌడ్ ని గెలిపించినట్లయితే గెలిచిన నెల రోజుల లోపలనే స్కూల్ బిల్డింగ్ కు శంకుస్థాపన చేస్తానని మాట ఇచ్చారు,మాట ఇచ్చిన ప్రకారమే నేడు అల్లందేవిచెరువు గ్రామ ప్రాథమిక పాఠశాల భవనానికి శంకుస్థాపన చేసి మాట నిలబెట్టుకున్నారు ఈ ఎల్వి భాస్కర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉండాలని ఆ ప్రభుత్వ పాఠశాలలో వసతులు లేక కూడా ప్రజలు ప్రభుత్వ పాఠశాలకు పంపించకుండా అప్పులు చేసి మరీ ప్రైవేటు పాఠశాలలకు తమ పిల్లలను పంపించే దుస్థితి నెలకొన్న నేపథ్యంలో గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజు గౌడ్ నా దృష్టికి ఈ సమస్యను తీసుకురావడం నాకు చాలా ఆనందంగా ఉంది,పేద విద్యార్థులకు చదివించే అవకాశం నాకు రావడం నేను అదృష్టంగా భావిస్తున్నాను ఈ స్కూల్ బిల్డింగు పూర్తి అవ్వగానే అల్లందేవిచెరువు, నాగవారిగూడెం,గొల్లగూడెం గ్రామాల ప్రజలు తమ పిల్లల్ని ప్రభుత్వ స్కూలుకు పంపించాలని ప్రైవేట్ స్కూల్లకు దీటుగా ఇక్కడ విద్యను అందించే బాధ్యత ఈ గ్రామ సర్పంచ్, ఎంఈఓ శ్రీనివాసులు చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన అల్లందేవిచెరువు గ్రామ ఉపసర్పంచ్ ముక్కర్ల కవిత స్వామి యాదవ్ చిమిర్యాల గ్రామ సర్పంచ్ ఉప్పల రమేష్ గౌడ్ లింగవారిగూడెం గ్రామ సర్పంచ్ కత్తుల వాసు అల్లందేవి చెరువు గ్రామ వార్డు సభ్యులు వంటల సువర్ణ గణేష్ యాదవ్,సుర్వి కృష్ణవేణి నరేష్ గౌడ్,సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్,పుట్టపాక ఉపసర్పంచ్ కిరణ్, సర్వేల్ గ్రామ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,గుజ్జ ఉపసర్పంచ్ ఎలిజాల శీను,బిజెపి మండల ఉపాధ్యక్షులు సంపతి సుధాకర్ రెడ్డి,బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు సుర్వి సురేష్ గౌడ్,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్పుల రాజేష్,సిపిఎం మండల నాయకులు గుండు జంగయ్య గౌడ్,కారోబార్ అంతటి నాగరాజుగౌడ్ సిబ్బంది ఏర్పుల నాగేష్ వివిధ పార్టీల నాయకులు ,గ్రామ పెద్దలు, మహిళలు,విద్యార్థుల తల్లిదండ్రులు,ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# వైభవంగారంగనాథ స్వామి కళ్యాణోత్సవం





**తుర్కపల్లి, జనవరి 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గ్రామం వెంకటాపురంలో శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు బ్రాహ్మణులు వేద మంత్రంతో చరణాలతో రంగనాథస్వామివారి కల్యాణోత్సవం కళ్యాణతంతును కమనీయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ కర్రే కరుణాకర్ మాధవి. వెంకటాపురం గ్రామ వార్డు సభ్యులు. గ్రామస్తులు, మండలంలో వివిధ గ్రామాల యువకులు, బోయిని నాగరాజు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు....

## లచ్చుగొని శ్రీకాంత్ యాదవ్.....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ "సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం...భోగి మొదలు, కనుమ పదిలంమీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కోసం... " మంజా వాడకంలో జాగ్రత్తలు: మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! - మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

# చిన్నారులకు గాలిపటాలు అందజీత



**మియాపూర్ ప్రభాత సూర్య :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. పండగలను అందరూ సంతాషశీగా జరుపుకోవాలని, కానీ కొందరు తమ ఆర్థిక పరిస్థితి దృష్టిలో పెట్టుకొని గాలిపటాలు, మాంజా ధారాలను కొనలేకపోతారని, అలాంటి వారికి తనవంతుగా గాలిపటాలు అందజేసి, ఆ చిన్నారుల ముఖాల్లో చిరునవ్వులు చూడడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పారునంది నాగులు, రాము, మల్లేష్, కాసాని రాములు, శ్రీధర్, నరేష్, సోనూ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబాలాజీ రామకృష్ణ కళ్యాణ పత్రిక ఆవిష్కరణ



**చౌటుప్పల్.జనవరి 14. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ వలిగొండ రోడ్ లోని శ్రీఅలివేలు,పద్మావతి సమేత శ్రీబాలాజీ రామకృష్ణ వెంకటేశ్వర స్వామి వార్ల రజతోత్సవం కళ్యాణ పత్రికను ఆలయ ప్రాంగణంలో కమిటీ సభ్యులు బుధవారం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు నాగిళ్ళ రామచంద్రం మాట్లాడుతూ...స్వామి వారి దయతో రజతోత్సవ కళ్యాణం అంగరంగ వైభవంగా జరిపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు. భక్తులు కల్యాణానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చింతల ప్రభాకర్ రెడ్డి,ఊదరి శ్యామ్,ఉప్పగుల శ్రీను,చింతల దామోదర్ రెడ్డి,బత్తుల శ్రీశైలం,గుజ్జుల సురేందర్ రెడ్డి,మంచికంటి భాస్కర్ గుప్తా,ఆరుట్ల లింగస్వామి,కాసుల వెంకటేష్,తొర్పునూరి మల్లేష్,నల్ల పర్వతాలు,గణేష్, నకరకంటి శ్రీశైలం,ఊదరి మారయ్య,యాదయ్య,చేవగోని మహేష్,గంగిరెడ్డి నాగలక్ష్మి,జక్కర్తి శేఖర్,గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,అర్చకులు సంతోష్ లు పాల్గొన్నారు.



## మల్లన్న స్వామికి అభిషేకం

**మోత్కూర్,జనవరి 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని జటంగిబావిలో శ్రీమల్లన్న ,కేతమ్మ,మేడలమ్మ లకు భోగి పండుగను పురస్కరించుకుని పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు.భక్తులు,గ్రామస్థులు ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి అమ్మ వార్లకు నైవేద్యం సమర్పించి తమ కుటుంబాలను, పాడి పంటలను చల్లంగా చూడాలని పూజలు చేశారు. పూజా కార్యక్రమాలు మోత్కూర్ ప్రదీప్ శర్మ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల జటంగి మల్లయ్య,సారి గొల్ల వీరబోయిన గట్టయ్య,గ్రామస్తులు,భక్తులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు...

**టిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్యామ్లేట్ లక్ష్మణ్....**



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ “సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం... భోగి మొదలు, కనుమ పదిలం మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని టిఆర్ఎస్ సీనియర్ లక్ష్మణ్. కోరారు మంజా వాడకంలో జాగ్రత్తలు: మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

## జె.పి.నగర్ ప్రజా నాయకులు రామ ప్రభు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ కార్యక్రమం..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** మియాపూర్ డివిజన్ జె.పి నగర్ లో ప్రజా నాయకులు అట్టే పల్లి రామ ప్రభు ఆధ్వర్యంలో రంగోలి, ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ పండుగ ఆనందాన్ని ప్రజల్లో పంచే ఉద్దేశంతో ముగ్గు పోటీ నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొని తమ కళా ప్రతిభను ప్రదర్శించారు.పోటీలో ఉత్తమంగా ప్రతిభ కనబరిచిన వారికి మూడు ఉత్తమ బహుమతులు రెండు ప్రోత్సాహక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.అలాగే, ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందజేయడం ద్వారా వారి ఉత్సాహాన్ని మరింత పెంచారు.ఈ సందర్భంగా రామప్రభు మాట్లాడుతూ సంక్రాంతి వంటి పండుగలు ప్రజలను ఐక్యంగా నిలబెట్టడంతో పాటు మన సంప్రదాయాలను భావితరాలకు అందించే గొప్ప అవకాశమని తెలిపారు.ఈ రంగోలి కార్యక్రమంలో జె.పి. నగర్ కాలనీ మహిళలు పిల్లలు పెద్దలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేసారు.

## శేరిలింగంపల్లి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు...

**కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్...**



**మాదాపూర్ ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ “సంక్రాంతి పండుగ సందర్భంగా మీ ఇంట సిరి, సంతోషాలు నిండాలని, మీ జీవితంలో అన్నింటా శుభం జరగాలని కోసం...భోగి మొదలు, కనుమ పదిలం మీ ఇంట అందరికీ ఆనందాలు, శ్రేయస్సు కలగాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నూకల ప్రేమ్ కుమార్ యాదవ్. కోరారు..మంజా వాడకంలో జాగ్రత్తలు... మంజా వాడటం వల్ల పక్షులు, జంతువులు, మనము అనే తేడా లేదు, అందరికీ ప్రమాదమే! – మంజా వాడితే పక్షుల గొంతు, తెగిపోతాయి. మంజా నైలాన్‌తో తయారవుతుంది, అది పర్యావరణానికి కూడా హానికరం. మంజా వాడకుండా, పత్తి తాడు లేదా సహజ పీచుతో తయారైన తాడు వాడండి. నా తోటి పత్రిక మిత్రులకి,రాజకీయ నాయకులుకి, వ్యాపారవేతలకు నా హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు.

# తెలంగాణలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలి

**చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి...**

**వికసిత్ భారత్ అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలి..**

**విద్యాకేంద్రీకరణ చేస్తూ పేదలకు విద్యను దూరం చేసేలా మోదీ విధానాలు..**

**తెలంగాణ రాష్ట్రంలో జాతీయ విద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలి...**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు**

**మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్**





**చౌటుప్పల్.జనవరి14. ప్రభాత సూర్య :** దేశంలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు -2025 వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు హాజరై మాట్లాడుతూ... దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యను పేద దళిత, గిరిజన, ఆదివాసీలకు చదువును దూరంచేసేందుకు జాతీయ విద్యావిధానం తీసుకుని వచ్చారని తెలిపారు. ఎన్ఈపి పేరుతో దేశంలో సుమారు 1లక్ష పాఠశాలలు మూసివేసి, 2.80 లక్షల టీచర్ పోస్టులను నింపకుండా పాఠశాల విద్యను ప్రైవేటు పరం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. విద్యలో కార్పోరేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు.ఉన్నత విద్యలో వికసిత్ భారత్ శిక్షా అదిష్టాన్ బిల్లు పేరుతో విద్యా కేంద్రికరణ కోసం రాష్ట్రల హక్కులు కాలరాసి రాష్ట్రాలతో కనీసం సంప్రదింపులు చేయకుండా వారి హక్కులు లాక్కుందని విమర్శించారు.ఈ బిల్లు అంశాలను చూస్తే విద్యరంగం అంతా ఒకే గోడుగు క్రిందకు తెచ్చి యూజీసీ, ఎన్సీఈఆర్టీ , ఏఐసిటిఈ సంస్థలను రద్దు చేసి హెచ్.ఈ.సి.ఐ ఏర్పాటు చేసి కేంద్రీకరణ చేయడమే లక్ష్యంగా ఉందన్నారు. ఈ బిల్లు వెంటనే వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో జాతీయవిద్యావిధానం అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని వెంటనే నియామించాలని డిమాండ్ చేశారు. చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, జిల్లాలో ఉన్నటువంటి గురుకులాలకు సొంతభవనం నిర్మించాలని,అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్ భవనాలు పూర్తిగా శిథిలావ్యవస్థలో ఉన్నాయని వాటికి నూతన భవనాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంక్షేమ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, మండల నాయకులు శ్రవణ్ రెడ్డి,వరుణ్,విక్రమ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లందేవిచెర్వు పాఠశాల భవనానికి శంకుస్థాపన

**ఇ.ఎల్.వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్**



**చౌటుప్పల్.జనవరి 14. ప్రభాత సూర్య :** ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా, సంస్థాన్ నారాయణపురం మండలం అల్లందేవిచెర్వు గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ గెలుపు కోసం ఇఎల్ వి ఫౌండేషన్ చైర్మన్ ఇరగదిండ్ల భాస్కర్ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో పాఠశాలలో కేవలం ఒకే గది ఉండటం వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన ఆయన, సౌజన్య రాజుగౌడ్ గెలిచిన నెల రోజుల్లోపు పాఠశాల భవన నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.ఆ మాటను నిలబెట్టుకుంటూ భవన నిర్మాణ పనులకు బుధవారం అయన చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోకుండా ఉండాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు లేక పేదవారు అప్పులు చేసి మరీ పిల్లలను ప్రైవేటు స్కూళ్లకు పంపించే దుస్థితి మారాలన్నారు. పేద విద్యార్థుల చదువు కోసం తన వంతు సాయం చేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ భవనం పూర్తయిన తర్వాత అల్లందేవిచెర్వుతో పాటు నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామస్థులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకే పంపాలని ఆయన కోరారు.ఇక్కడ మెరుగైన విద్య అందేలా సర్పంచ్, ఎంఈఓ బాధ్యత తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ సర్పంచ్ సుర్వి సౌజన్య రాజుగౌడ్ మాట్లాడుతూ... చెప్పిన సమయానికే పాఠశాల భవనం పనులు ప్రారంభించడం అభినందనీయమన్నారు. అల్లందేవిచెర్వు, నాగవారిగూడెం, గొల్లగూడెం గ్రామాల విద్యార్థులకు ఎంతగానో లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇ ఎల్ వి ఫౌండేషన్ డైరెక్టర్ ఇరగదిండ్ల అశోక్,సర్పంచుల ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్, ఎంఈఓ శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకసేన, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఉప్పల రమేష్ గౌడ్, కత్తుల వాసు, ముక్కర్ల కవిత స్వామి యాదవ్, కిరణ్, కట్కూరి భాస్కర్ గౌడ్, ఎలిజాల శీను,వివిధ పార్టీల నాయకులు సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి సురేష్ గౌడ్, ఏర్పుల రాజేష్, గుండు జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు వంటల సువర్ణ,సుర్వి కృష్ణవేణి, సుర్వి వినోద్ కుమార్ గౌడ్, అంతటి శివశంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా జర్నలిస్ట్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** టీయూడబ్ల్యూజే శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ, మన తెలంగాణ కొండాపూర్ రిపోర్టర్ ఎండీ యాసీన్ జన్మదిన వేడుకలు బుధవారం శేరిలింగంపల్లిలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి డివిజన్ అధ్యక్షులు ఎండీ జహంగీర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఎండీ యాసీన్ కేక్ కట్ చేసి తన సంతోషాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎండీ జహంగీర్ మాట్లాడుతూ.. జర్నలిస్టుగా యాసీన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని, నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఆయన మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ బస్వారాజ్, పలువురు కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్ట్ మిత్రులు మరియు అభిమానులు పాల్గొన్నారు. వారందరూ యాసీన్ కు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. యాసీన్ తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి**



**చౌటుప్పల్.జనవరి14. ప్రభాత సూర్య :** ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ ఈ సందర్భంగా తెలుగువారి పండుగ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సిరిసంపదలు, ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని ఆయన తెలిపారు.మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్**

**చౌటుప్పల్.జనవరి14. ప్రభాత సూర్య :** ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తెలుగువారి పండుగ సంక్రాంతి పండుగ ప్రతి ఇంటిలో సిరిసంపదలు,ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రకృతిని ప్రేమించే, రైతన్నను గౌరవించే గొప్ప పండుగ సంక్రాంతి అని వారు తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన సంక్రాంతిని ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకొని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆదర్శంగా నిలిచిన వట్టిపల్లి యువత..

**మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ**



**మర్రిగూడ జనవరి 14 ప్రభాత సూర్య:** మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన, ఎడ్ల సురేష్ గత మూడు రోజుల క్రితం, అనారోగ్య సమస్యతో మరణించారు. మృతుడికి ఎనిమిది సంవత్సరాల కుమారుడు, భార్య, తల్లి ఉన్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న, గ్రామ యువత వారి కుటుంబానికి అండగా నిలిచారు. గ్రామంలో సేవా కార్యక్రమాలు చెయ్యాలని, ఏకమైన శ్రీ రామలింగేశ్వర యువజన సంఘం(497/2014) ద్వారా, యువత ఆ కుటుంబానికి నిత్యావసర సరుకులను అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు సిరసవాడ రమేష్, ఉప్పు మహేష్, మామిడి శ్రీనివాస్, బత్తుల శంకర్, బొమ్మిడి జితేందర్, జాల రవి, సిరసవాడ రాంబాబు, మామిడి రవీందర్, మామిడి కమలాకర్, లెంకలపల్లి సురేష్, నీల రమేష్, కొంపల్లి నరేష్, నాగిల్ల సుమన్, గాధగొని శ్రీకాంత్, సిరికొండ సాయి, సిరికొండ మహేష్, ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ ఎడ్ల శ్రీరాములు, వార్డు మెంబర్లు, మొగుతాల ముత్యాలు, లింగస్వామి, ఎడ్ల రవి, గ్రామస్తులు పోలె రామస్వామి, ఎడ్ల నర్సింహా, పల్లెటి మహేష్, పిల్లి వెంకటయ్య, పల్లయ్య, పల్లెటి నరేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు యూత్ సభ్యులను అభినందించారు



## హత్నూర మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిఎంపికలో దళితులకు అన్యాయం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలొ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన దళిత సర్పంచులకు ఏ ఒక్క సారి కూడా సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా అవకాశం ఇవ్వలేదని దళిత సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత 40 సంవత్సరాల క్రితం మండలం ఏర్పడ్డ నాటి నుండి దళిత సర్పంచులకు ఏనాడు కూడా సర్పంచుల ఫోరం మండల అధ్యక్షునిగా అవకాశము ఇవ్వలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బుచ్చంద్ర మాదిగ అన్నారు. అలాగే ఆత్మ కమిటీ డైరెక్టర్లలోను, రాజకీయ పార్టీల అధ్యక్ష పదవిలోనూ దళితులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఈ విషయం ఇలాగే కొనసాగితే రాబోయే జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లో తీవ్ర ప్రభావం చూపిస్తామని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు. అయితే ఈ మధ్యనే గెలిచిన సర్పంచ్లలో దళితులలో రెండు పర్యాయలు పనిచేసిన అనుభవం ఉన్న నాయకులు ఉన్నారని, అలాగే రాజకీయంగా ఎంతో అనుభవం నాయకులు ఉన్న దళితులకు మాత్రం అవకాశం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకులు దళితులకు అన్ని పదవులలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవాసమితి జిల్లా కార్యదర్శి గునుగుంట్ల కమలాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి నల్లల్ల ప్రవీణ్ కుమార్, బి ఎస్ పి నర్సాపూర్ కార్యదర్శి పవన్ కుమార్, పొట్లగల్ల ప్రవీణ్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు, బోరు పట్ల వార్డు మెంబర్ పవన్ కళ్యాణ్, వెంకటేష్, పాండు, అభిలాష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

**ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వి నరసింహా**



**చౌటుప్పల్.జనవరి14. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, ధర్మోజీగూడెం గ్రామ సర్పంచ్ జువ్వి నరసింహా బుధవారం భోగి పండుగను పురస్కరించుకొని ధర్మోజి గూడెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భోగి పండుగ భోగభాగ్యాలు తీసుకురావాలని.. ఈ సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు నింపాలని, నూతన వెలుగులు సరికొత్త విజయాలు కలగాలని వారు ఆకాంక్షించారు. ప్రజల కష్టాలన్నీ తీరిపోయి సిరిసంపదలతో భోగభాగ్యాలతో తులతూగాలన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా శ్రీ సిద్దేశ్వర స్వామి, వడ్డే ఓబన్న ల జయంతి వేడుకలు..



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** శేరిలింగంపల్లి నియోజక వర్గం మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామి వారి 854 వ జయంతి వడ్డే ఓబన్న 219వ జయంతి లను పురస్కరించుకొని ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ శివయోగి సిద్ధ రామేశ్వర స్వామివారి ఆశీర్వాదాలు భారతదేశంలో నివసిస్తున్న భారతీయుల అందరి పైన ఉండాలని ఆ స్వామివారి ఆశీర్వాదాలతో అందరూ సుఖ సంతోషాలతో సంతోషంగా ఉండాలని కోరుకున్నారు ఈ జయంతి కార్యక్రమంలో అఖిలభారత వడ్డెర సంఘం శేరిలింగంపల్లి అధ్యక్షులు ముద్దంగుల తిరుపతి. రంగారెడ్డి జిల్లా యూత్ అధ్యక్షులు రవి, రేపన్ హనుమంతు, పల్లపు మల్లేష్, తాయప్ప, శ్రీను, హనుమంతు, మారుతి, శ్రీకాంత్ ,హసేన్, ఉలుగయ్య, దస్తప్ప, లక్ష్మణ్, రమేష్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కడపగండి--బండోని తండాల మధ్య రహదారి నిర్మాణానికి భూమి దానం చేసి సహకరించిన దాతలు



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 14(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలకడపగండి తండా నుండి బండోని బావి తండా వరకు రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. ఈ రోడ్డు ఏర్పాటుకు గ్రామానికి చెందిన సపావట్ సేవా నాయక్, సీతారాం నాయక్, శక్రు నాయక్, హంతీరాం నాయక్, పాండు నాయక్, మోతా నాయక్,శంకర్ నాయక్ భూమి ఇచ్చి సహకరించారు. వారి సహకారంతో సర్పంచ్ కరెంటోతు రాము నాయక్ , వార్డు మెంబర్ భాస్కర్ చొరవ తీసుకుని రోడ్డు వేయించారు. ఇటీవల ఈ మార్గంలో ప్రమాదాలు జరగడంతో వెంటనే స్పందించిన సర్పంచ్ రహదారి సౌకర్యం మెరుగుపడేలా చర్యలు చేపట్టారు. ఈ రహదారి ఏర్పాటుతో రెండు తండాల ప్రజలకు రాకపోకలు సులభమయ్యాయి. గ్రామస్తులు భూదాతలకు, సర్పంచ్, వార్డు మెంబర్ కి కృతజ్ఞతలు తెలిపారు.




## మకర సంక్రాంతి ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నింపాలి : నీలం మధు ముదిరాజ్..





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14:** తెలుగు ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించుకునే మకర సంక్రాంతి పండుగ ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలను నింపాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఆయన మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం భోగి సందర్భంగా ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ లో యువకులతో కలిసి ఆయన గాలిపటాలును ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు,గాలి పటాల సందడితో కనువిందు చేసే సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. ఈ సంక్రాంతి ప్రతిఒకరి జీవితాల్లో నూతన కాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు.. ప్రజలందరూ సుఖసంతోషాలతో సుభిక్షంగా, పసిడి పంటలతో పరిఢవిల్లాలని భగవంతుడిని వేడుకున్నానన్నారు. చిన్నారులు ఎగురవేసే పతంగుల పట్ల తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్



**రామడుగు, జనవరి 14(ప్రభాత సూర్య):** తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపకులు అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాల మహానాడు సోషల్ మీడియా కోఆర్డినేటర్ జవ్వాజి అజయ్.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

**గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి**



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14:** మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదం చేస్తాయని గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి అన్నారు. సంక్రాంతి సందర్భంగా జాతి రత్నాలు టీం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ముగింపు కార్యక్రమానికి సర్పంచ్ శ్రీహరి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో క్రీడలు నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులు దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు యువకులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గునుకుంట్ల శంకర్, వార్డు సభ్యులు తలారి లక్ష్మీ శ్రీనివాస్, సంతోషబాబు, శివకుమార్, జగన్ యాదవ్,అంకిత ప్రభాకర్, బద్రేశ్, సంతోషా రమేష్, శ్రీశైలం, నాయకులు ముత్యాలు, శంకర్ ఆంజనేయులు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైట్లు ఏర్పాటు



**మర్రిగూడ జనవరి 14 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో ని వట్టిపల్లి గ్రామంలో 8వ వార్డు సభ్యుడు జినుకల లింగస్వామి తమ వార్డులో విద్యుత్ శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద తమ సొంత ఖర్చుతో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రిషన్ ఉప్పు మహేష్, కుక్కల మల్లేష్ వార్డు సభ్యులు పాల్గొన్నారు లింగస్వామిని గ్రామ ప్రజలు అభినందించారు



## టిఆర్పీ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గా ఎండి. నవాజ్ నియామకం

ప్రకటించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్

పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్

**ప్రభాత సూర్య సంగారెడ్డిప్రతినిధి జనవరి 14:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ సంగారెడ్డి కేంద్రంలో తన పాగ వేసింది. మొదటగా జిల్లా కేంద్రంలో నాల్ సాబ్ గడ్డ కి చెందిన ప్రజలు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తీర్థం పుచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీలా చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశం జ్యోతి పండల్ మాట్లాడుతూ.. రాబోయే 3 సంవత్సరాలలో తెలంగాణ లొ తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. అందుకొరకె కొత్తగా రాజకీయాల్లోకి వచ్చే వారికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ చక్కటి వేదిక అని చెప్పారు. ముఖ్యంగ ఇంతవరకు రాజకీయ పార్టీలు అన్ని ఎస్సి, ఎస్టి, బిసి మరియు మైనార్టీలను వారి జండాలు మోసే వారి లాగ చూశారు తప్ప ఎన్నడు పదవులు ఇవ్వలేదని అన్నారు. ఇప్పటి కైనా ఎస్సి, ఎస్టి, బిసి మరియు మైనార్టీలు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పార్టీలో చేరేందుకు ముందుకు రావాలని అన్నారు. అనంతరం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తన పై నమ్మకం ఉంచి తనకు టిఆర్పీ పార్టీ మైనార్టీ సెల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి ఇచ్చిన తీన్మార్ మల్లన్నకు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ కి, రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్, సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్ కుమార్లకు నవాజ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇక నుండి తాను సంగారెడ్డి లోని మైనార్టీ వార్గాల ప్రజల కొరకు అందుబాటులో ఉండి పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాల్ సాబ్ గడ్డ వాసులు భారీగా పార్టీలో చేరారు.

## రాజ్య తండాలో ఘనంగా ముగ్గుల పోటీలు





**ఖమ్మం (సూర్య ప్రతినిధి):** ఆర్టీ యూత్ ఆధ్వర్యంలో రాజ్యా తండా లో బుధవారం ఘనంగా ముగ్గుల పోటీలు జరిగాయి. రాజ్య తండా సర్పంచ్ బానోత్ పుష్పావతి నాగేశ్వరావు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లంబాడి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ జాదవ్ పాల్గొన్నారు. గ్రామ పెద్దలు యువకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తం 100 మంది మహిళా మణులు పాల్గొని ముగ్గులు వేయడం జరిగింది. మొదటి బహుమతి డ్రెస్సింగ్ టేబుల్ రెండవ బహుమతి కూలర్ మూడో బహుమతిగా మిక్సీ గ్రైండర్ ని అందజేశారు. అలాగే ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలందరికీ బహుమతులు అందించారు.

## శ్రీ ధర్మశాస్త్ర దేవాలయం లో శబరిమల తరహా లో అయ్యప్పస్వామి జ్యోతి దర్శనం



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** ఖమ్మం పట్టణం లోని పదోడివిజన్ చైతన్య నగర్ లో నూతనం గా నిర్మించిన ధర్మశాస్త్ర దేవాలయం లో భక్తుల హర్షధ్వానాల నడుమ ప్రథమ మకర జ్యోతి దర్శనం జరిగింది. చైర్మన్ మేకల హనుమంతరావు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు 108 కేజీల ఆవునెయ్యితో స్వామివారికి నెయ్యాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారి తిరువాభరణాలు ఊరేగింపు నిర్వహించారు. రాత్రి ఆరుగంటల కు దేవాలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కురవక్కాడు నారాయణ నంబూద్రి వందలాది మంది భక్తుల శరణుఘోష నడుమ ప్రథమ మకర జ్యోతి వెలిగించారు. భక్తులు దేశభక్తిని కిషోర్ జన్మదినోత్సవం సందర్భంగా కిషోర్ విజయ దంపతులు భక్తులు అందరికీ ప్రసాదాలు అందజేశారు. ఈ ఉత్సవాలలో ఉపాధ్యక్షులు వెంపటి సత్యనారాయణ కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరెడ్డి కోశాధికారి అట్లూరి మధు సహాయ కార్యదర్శులు డాక్టర్ టి వి పుల్లంరాజు వేజండ్ల రవీందర్ కార్యనిర్వాహక కార్యదర్శి సరిపూడి నాగేశ్వరరావు మరియు కమిటీ సభ్యులు ట్రస్ట్ మెంబర్స్ ముందుండి ఉత్సవాలను నిర్వహించారు. నూతన దేవాలయంలో ప్రథమ మకర జ్యోతి ఉత్సవాలకు సహాయం అందించిన దాతలకు విచ్చేసిన భక్తులకు ఆలయకమిటి సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# సంక్రాంతి సంబురాలు

- బిఆర్ఎస్ యువనేత మాద్రి పృథ్వీరాజ్ సమక్షంలో సంప్రదాయ ముగ్గుల పోటీ
- ముగ్గుల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న పటాన్ చెరు మహిళలు
- మహిళలు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ కళాత్మక ప్రతిభ ప్రదర్శన
- ఆకట్టుకున్న సంక్రాంతి రంగు రంగుల ముగ్గులు






**ప్రభత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14:** ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం సంక్రాంతి సంబురాలు ఆకాశాన్నంటాయి. బిఆర్ఎస్ యువనేత మాద్రి పృథ్వీరాజ్ సమక్షంలో సంప్రదాయ ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి హాజరై, కార్పొరేటర్ సింధు ఆదర్శ రెడ్డి లు పాల్గొని పోటీలను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా మాధురి పృథ్వీరాజ్ మాట్లాడుతూ మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. పాల్గొన్న ప్రతి ఒక్కరిని అభినందిస్తూ, విజేతలకు బహుమతులు అందజేశారు. సమాజంలో సాంస్కృతిక విలువలను కాపాడేందుకు ఎండిఆర్ ఫౌండేషన్ నిరంతరం



ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సంక్రాంతి వేడుకలు రాత్రి వరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో పటన్ చెరు ప్రజలు ఎంతో ఉత్సహాంగా పాల్గొన్నారు. జబర్దస్త్ కమెడియన్ కొమురక్క చేసిన హాస్యం తొ ఎంతొ ఉత్సహాన్ని ఇచ్చాయి. అలాగే గబ్బర్ సింగ్ టీమ్ సభ్యులు పాల్గొని అలరించారు. వారితో ప్రజలు సెల్ఫీలు దిగేందుకు ఉత్సహం ప్రదర్శించారు. అలాగే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆర్కే స్ట్రా ప్రోగ్రాం ఎంతగానో అలరించారు. ఈ కార్యక్రమంలో పృధ్వీరాజ్ గురించి డ్రోన్ షో ఏర్పాటు చేశారు. బాణసంచా కాల్చి సంక్రాంతి, భోగి మంటలు కాల్చి పండుగ వాతావరణం తీసుకవచ్చారు. గాల్లోకి బెలూన్లు, స్కై దీపాలు పంపించి సంబరాన్ని అంబరాన్ని తాకేలా చేశారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు పుర ప్రజలు, చిన్నలు పెద్దలు, పార్టీలకు అతీతంగా పాల్గొన్నారు.

# తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి

**పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి .. ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా రంగోలి, కైట్ ఫెస్టివల్**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 14:** తెలుగు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి పర్వదినం అని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదినం పురస్కరించుకుని బుధవారం ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పటాన్ చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో ఏర్పాటు చేసిన రంగోలి, కైట్ ఫెస్టివల్ కార్యక్రమానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఆరు సంవత్సరాలుగా పటాన్ చెరు కేంద్రంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించడం పట్ల ఎం డి ఆర్ ఫౌండేషన్ ను అభినందించారు. తన బాల్యంలో సంక్రాంతి వచ్చిందంటే పండగ ముందు పండగ తర్వాత గాలిపటాలు ఎగురవేస్తూ స్నేహితులతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపే వారమని.. నేటితరం సెల్ ఫోన్, సోషల్ మీడియా మాయలో పడి మన సంస్కృతి సాంప్రదాయాలను మరిచిపోతున్నారని ఆవేదన వ్యక్తం



చేశారు. వాటిని కాపాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, ఎం డి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పృథ్వీరాజ్, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ పుర ప్రముఖులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజలందరికి భోగి, మకర సంక్రాంతి శుభాకాంక్షలు

**తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రభాత సూర్య) :** తెలుగు ప్రజల పండుగలలో అత్యంత విశిష్టమైన భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాల సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది రైతుల కష్టానికి ప్రతిఫలంగా నిలిచే పండుగగా, ప్రకృతి--మనిషి మధ్య అనుబంధాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినంగా ఆయన పేర్కొన్నారు. మూడు రోజుల పండుగల్లో తొలి రోజు భోగి ధనుర్మాసానికి ముగింపు పలికే పర్వదినంగా, కొత్త జీవనానికి ఆహ్వానం పలికే శుభసూచకంగా భావిస్తారు. రెండోరోజు మకర సంక్రాంతి నాడు సూర్యుడు ఉత్తరాయణంలో ప్రవేశించడం ద్వారా ప్రజల జీవితాల్లో వెలుగు, సంతోషం, శుభఫలితాలు నిండాలని ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకొని వ్యవసాయ రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు అమలు చేస్తోందని, రైతులు ఆనందంగా సంక్రాంతి పండుగను జరుపుకునేలా చర్యలు చేపడుతోందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా, సాగునీటి ప్రాజెక్టులు, పంటలకు గిట్టుబాటు ధరలు వంటి అంశాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ఆనందంగా వేడుకలు జరుపుకుంటూ, సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడు కోవాలని ఆయన పిలుపునిచ్చారు. పేదలు, రైతుల, కార్మికుల జీవితాల్లో సుఖసంతోషాలు నిండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. చివరిగా భోగి, సంక్రాంతి, మకర సంక్రాంతి పర్వదినాలు ప్రతి ఇంటా ఆనందాన్ని, ఐక్యతను, శ్రేయస్సును నింపాలని కోరుకుంటూ మరోసారి రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్



**బాలానగర్, జనవరి 14 (ప్రభాత సూర్య) :** తెలుగువారి అతిపెద్ద పండుగ, మకర సంక్రాంతిని పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కుక్కల వినయ్ ముదిరాజ్ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వినయ్ ముదిరాజ్ మాట్లాడుతూ "సంక్రాంతి అంటేనే రైతుల పండుగ. మన పల్లెలు పాడిపంటలతో కళకళలాడాలని, అన్నదాతల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మన అందరి లక్ష్యం కావాలి" అని పేర్కొన్నారు. ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ పాడిపంటల వృద్ధికి చిహ్నమని ఆయన కొనియాడారు. పండుగ పూట ప్రజలకు ఆయన పలు సూచనలు చేశారు. నగర జీవితంలో బిజీగా ఉండే ప్రతి ఒక్కరూ తమ సొంత ఊర్లకు వెళ్లి, కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి పండుగను ఆనందంగా జరుపుకోవాలి. పండుగ ముగించుకుని తిరిగి నగరానికి వచ్చేటప్పుడు వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని, అందరూ క్షేమంగా చేరుకోవాలని కోరుకున్నారు. మన సంస్కృతీ సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఈ ముగ్గుల పండుగను చిన్నా పెద్దా తేడా లేకుండా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి తెలుగు రాష్ట్రాల్లోని ప్రతి ఇంటికి సుఖశాంతులు, అష్టైశ్వర్యాలు చేకూర్చాలని వినయ్ ముదిరాజ్ ఆకాంక్షించారు.

## పండుగను ఆనందంగా జరుపుకోవాలి

### పాపిరెడ్డి నగర్ బస్తీ అధ్యక్షుడు చంద్రారెడ్డి




**కూకట్ పల్లి, జనవరి 14 (ప్రభాత సూర్య) :** సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని పాపిరెడ్డి నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి తెలిపారు . బుధవారం నుంచి ప్రారంభమైన సంక్రాంతి పండుగలో భాగంగా చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బస్తీలోని చిన్నారులకు పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పతంగులు ఎగరవేసే ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటిస్తూ ఎగరవేయాలి అన్నారు. ముఖ్యంగా ప్రమాదకరమైన చైనా మాంజాను నిషేధించాలని సూచించారు. కార్యక్రమంలో నరసింహులు ముదిరాజ్ , పేర్ని ధర్మారావు, ఏ ప్రభాకర్ రాపోల్ తిరుపతిరెడ్డి, పి శంకర్ రెడ్డి తాటికిరణ్, వనం ఆంజనేయులు, ఎం కనకా రెడ్డి, గోపాల్ శ్యామల నర్సిరెడ్డి, దాకూరు తిరుపతిరెడ్డి, హెచ్ రాజు రెడ్డి, మల్లేష్ మేస్త్రి, గజేంద్ర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సత్యనారాయణ, ఐలయ్య, వెంకటేష్, మల్లికార్జున్, లక్ష్మారెడ్డి, ప్లంబర్ యాదగిరి, చింటూ పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## 72 ఏళ్లకోమారు మారుతున్న సంక్రాంతి తేదీ

### 14 నుంచి 15కు మారడం వెనక భూ భ్రమణమే కారణం

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలకు పెద్ద పండగ అంటే సంక్రాంతి. దేశవ్యాప్తంగా కూడా మకర సంక్రాంతిని జరుపుకుంటారు. దేశంలోని పలు ప్రాంతాలలో పొంగల్, లోహ్రీ, మాఘ బిహు, కిచ్డి వంటి వివిధ పేర్లతో పండుగ చేసుకుంటారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సందర్భంలో ఈ పండుగను చేసుకుంటారు. మకర సంక్రాంతి సౌర చక్రం ఆధారంగా ఉంటుంది. అందువల్ల, ఇది దాదాపు ప్రతి సంవత్సరం ఒకే తేదీన వస్తుంది. అయితే ఇటీవలి కాలంలో సంక్రాంతి పండుగ తేదీ మారింది. చాలా సంవత్సరాల పాటు జనవరి 14వ తేదీనే సంక్రాంతిని జరుపుకునే వాళ్లం. అయితే 2008 నుంచి మాత్రం జనవరి 15వ తేదీన సంక్రాంతిని సెలబ్రేట్ చేసుకుంటున్నాం. దీని వెనుక ఓ ఆసక్తికర కారణం ఉందట. భూమి సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్యలో వచ్చిన చిన్న మార్పు వల్లే సంక్రాంతి పండుగ జనవరి 14 నుంచి 15కు మారిందట. భూమి తన కక్ష్యలో తిరుగుతూ స్వల్పంగా దిశ మార్చుకోవడం వల్ల, సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే సమయం కొద్దిగా మారుతుంది ప్రతి సంవత్సరం ఈ మార్పు సుమారు 20 నిమిషాలు ఉంటుంది. ఈ 20 నిమిషాల తేడా వల్ల, సుమారు 72 సంవత్సరాలకు ఒకసారి సంక్రాంతి తేదీ ఒక రోజు తర్వాతకు జరుగుతుంది అందుకే 1935 నుంచి 2007 వరకు జనవరి 14న ఉన్న సంక్రాంతి, 2008 నుంచి జనవరి 15కి మారింది. ఇలా 2080 సంవత్సరం వరకు జనవరి 15వ తేదీనే సంక్రాంతి వస్తుందట. 2081వ సంవత్సరం నుంచి మాత్రం సంక్రాంతి జనవరి 16కు మారుతుందట.

## మురుగున్ నివాసంలో పొంగల్ వేడుకలు

### స్వయంగా పొంగలి వండిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: పొంగల్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమిళ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలోని కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో పొంగల్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భగా తొలుత ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రధాని నిర్వహించారు. అనంతరం ఆయనే స్వయంగా పొంగల్ వండారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ గోవులకు పూజ చేశారు. పొంగల్ వేడుకల్లో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్‌నాయుడు, తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పాల్గొన్నారు. మరోవైపు ఈ పొంగల్ వేడుకను పలువురు ప్రముఖులు ఘనంగా జరుపుకుంటున్నారు. అలానే దేశ వ్యాప్తంగా ప్రజలు వివిధ రకాల వంటకాలు చేసుకుని, ఇళ్లను అలకరించుకుని పండుగను ఘనంగా జరుపుకుంటున్నారు.

# అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు

### రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,

### రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి





**పెబ్బేరు జనవరి 14 ప్రభాత సూర్య:** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సమన్వయంతో అమలు చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. పెబ్బేరు పట్టణంలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి శంఖుస్థాపన చేశారు. మంత్రులతో పాటుగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి, వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ.మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పెబ్బేరు పట్టణంలో రూ. 15 కోట్లతో వివిధ వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైనేజీలు, పార్కులు, మరియు జంక్షన్ల అభివృద్ధి పనులకు మంత్రులు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పెబ్బేరు పట్టణంలో రూ. 1.20 కోట్లతో చేపట్టనున్న స్ట్రోమ్ వాటర్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. పెబ్బేరు బస్టాండ్ లో రూ. కోటి వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెబ్బేరు పట్టణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన 2000 టన్నుల సామర్థ్యం గల గోదామును ప్రారంభించారు. అనంతరం పెబ్బేరు పట్టణంలో రూ. 1.75 కోట్లతో 40 కమ్యూనిటీ హాల్ ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. పెబ్బేరు మండల పరిధిలో నూతనంగా నిర్మించిన 33/11 విద్యుత్ ఉప కేంద్రాల ప్రారంభోత్సవం తోమాలపల్లి గ్రామ శివారులో రూ. 1.76 కోట్లతో నూతనంగా నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని మంత్రులు ప్రారంభించారు. ఈ సందర్భంగా విలేకరులతో మంత్రులు మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రతి పేదవాడికి అండగా నిలుస్తూ, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిబద్ధతతో అమలు చేస్తోందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను సమాన ప్రాధాన్యతతో అమలు చేస్తూ ప్రజలకు ప్రత్యక్ష లబ్ధి చేకూరుస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు

### భోగిమంటలు వేసిన రాష్ట్రాల ప్రజలు

### భోగి వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు



విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో భోగి సంబరాలు మొదలయ్యాయి. వేకువజామునే భోగిమంటలు వేసి ఆనందంగా పండగను ప్రారంభించారు. హైదరాబాద్ తదితర గ్రామాల్లో ఉదయమే భోగిమంటలు వేశారు. గేటెడ్ కమ్యూనిటీల్లో పెద్ద ఎత్తున భోగి జరుపుకున్నారు. ఏపీ వ్యాప్తంగా సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. మూడు రోజుల సంక్రాంతి పండుగలో తొలిరోజు భోగి సంబరాలు వైభవంగా జరిగాయి. బుధవారం తెల్లవారుజామున ఇంటి ముంగిళ్లలో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. భోగి మంటలు వేసుకుంటూ ఆటపాటలతో రాష్ట్ర ప్రజలు ఉత్సాహంగా గడిపారు . సూర్య భగవానుడు ధనస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశించే సమయాన్ని 'మకర సంక్రాంతి' అని అంటారు. ఈ పండుగకు సరిగ్గా ఒక రోజు ముందు 'భోగి' పండుగను జరుపుకుంటారు. అలాగే భోగి రోజు సాయంకాలం సమయంలో బొమ్మల కొలువును కూడా జరుపుతారు. రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సాహంగా భోగి సంబరాల్లో పాలుపంచుకున్నారు. విజయవాడలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. వివాన్ గేటెడ్ కమ్యూనిటీలో అత్యంత వైభవోపేతంగా భోగి సంబరాలు నిర్వహించారు. అటు ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో భోగి సంబరాలు అంబరాన్నంటాయి. తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో భోగి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వగ్రామం సొంత ఇంటి వద్ద భోగి పండుగ నేపథ్యంలో టెంకాయ, అరటి ఆకులతో ప్రత్యేక తోరణాలతో అలంకరించారు. పశ్చిమగోదావరి జిల్లాలోని భీమవరం పెదఅమిరంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నివాసం వద్ద భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో రాజకీయ ప్రముఖులు, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప సభాపతి భోగి మంటలు వెలిగించారు. ఏలూరూ సమీపంలోని దుగ్గిరాలలో నిర్వహించిన సంక్రాంతి వేడుకలలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే. ఆపై భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. విశాఖపట్నంలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో మహా సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం భోగి మంటలు వేశారు. ఈ వేడుకల్లో పెద్దఎత్తున స్థానికులు పాల్గొన్నారు. ఈనెల 9 నుంచి 16 వరకు కాలేజీ గ్రౌండ్స్‌లో మహా సంక్రాంతి సంబరాలు జరుగనున్నాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్‌లో గ్రామీణ వాతావరణం ఉట్టిపడేలా సెట్టింగ్స్, సాంప్రదాయ బద్ధమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నెల్లూరు జిల్లాలో పెద్దఎత్తున భోగి సంబరాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో నిర్వహించిన భోగి సంబరాల్లో మంత్రి నారాయణ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ప్రజలతో కలిసి భోగి పండుగ జరుపుకోవడం ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. ప్రజలందరూ అష్టయిశ్వర్యాలతో తులతూగాలని మంత్రి ఆకాంక్షించారు. విజయవాడలో భోగి మంటలతో సంక్రాంతి సంబరాలు ప్రారంభమయ్యాయి. వాడ వాడలా తెల్లవారుజాము నుంచే ప్రజలు భోగి మంటలు వేశారు. ఎంపీ కేశినేని శివనాథ్ ఆధ్వర్యంలో భోగి వేడుకలు నిర్వహించారు. ఎంపీ శాస్త్రోక్తంగా పూజలు చేసి భోగి మంటలు వెలిగించారు. ఈ వేడుకల్లో టీడీపీ నేతలు గద్దె అనురాధ, బొప్పన భవకుమార్ తదితరులు పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో జగన్ ఫొటోతో ముద్రించిన పాస్ పుస్తకాలను భోగి మంటల్లో వేశారు టీడీపీ నేతలు. గంగిరెద్దులు, హరిదాసు కీర్తనలతో తెలుగు మహిళలు సందడి చేశారు. విజయవాడ గొల్లపూడిలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. వేడుకలలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రికి మైలవరం శాసనసభ్యుడు వసంత కృష్ణ ప్రసాద్, స్థానిక నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆస్తి పత్రాలపై గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ఫొటోతో

రూపొందించిన జీవో కాపీలను స్థానిక రైతులు, మంత్రి, ఎమ్మెల్యే కలిసి భోగి మంటలలో వేసి తగలబెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగా ఉందని మంత్రి పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రపంచమంతా గుర్తిస్తోందన్నారు.

# కామారెడ్డి జిల్లాలో దారుణ ఘటన

### 600 కుక్కలను హతమార్చి పాతిపెట్టిన సర్పంచ్‌లు

### జంతు ప్రేమికుల ఫిర్యాదుతో వెలికితీసి పోస్ట్‌మార్టమ్

కామారెడ్డి: మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు గ్రామాలలో గ్రామ సర్పంచ్‌లు.. సుమారు 600 కుక్కలను చంపి పూడ్చేశారు. ఈ ఘటన సంచలనం రేపుతోంది. పాల్వంచ, ఫరీద్‌పేట, బండరామేశ్వర్ పల్లి, భవాని పేట్, వాడి గ్రామ పంచాయతీ పరిధిల్లో ఉండే వీధి కుక్కలకు విష ఇంజక్షన్లు, గుళికలు పెట్టి హతమార్చినట్టుగా జంతు ప్రేమికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో.. పాతిపెట్టిన శునకాల మృతదేహాలను జేసీబీ సాయంతో వెలికితీసి.. వెటర్నరీ డాక్టర్ల ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించారు. కుక్కల మృతిపై స్టే అనిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా మేనేజర్ మాట్లాడుతూ.. తమకు తెలిసిన సమాచారం మేరకు ఆయా గ్రామాలలో పర్యటించి సుమారు 5 ఊర్లలో 600 కుక్కలను విష ఇంజక్షన్లు, గుళికలతో చంపివేసి గ్రామ శివారులో పాతిపెట్టినట్లుగా ఆనవాళ్లు లభించినట్లు తెలిపారు. సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో కుక్కలను గ్రామాల నుంచి తరిమేస్తామంటూ కొందరు సర్పంచ్‌లు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుకునేందుకు ఇలా మూగజీవులను చంపడం ఎంతవరకు సమంజసమని జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కలకు రేబిస్ వ్యాధి రాకుండా ముందస్తుగా ఇంజక్షన్ ఇవ్వాలని సూచించారు. జంతువుల పట్ల ప్రేమగా ఉండాలి తప్ప.. వాటిని హతమార్చడం ఎంతవరకు సమంజసమని అనిమల్ లవర్స్ ప్రశ్నించారు. అనంతరం.. ఈ విషయమై స్థానిక మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సర్పంచ్‌లపై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ అధికారులైన సెక్రెటరీలు కలిసే శునకాలను చంపివేసినట్లుగా ప్రాథమికంగా నిర్ధారించినట్లు పేర్కొన్నారు. మాచారెడ్డి ఎస్ఐ అనిల్ స్పందిస్తూ.. సదరు ఐదు గ్రామాల సర్పంచులపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కాలగమనంలో మార్పును సూచించేదే సంక్రాంతి. చలికాం ముగిసిపోయి..వెచ్చని అడుగులు పడుతున్నాయన్న సంకేతం ఇచ్చేదే సంక్రాంతి. సూర్యుడు దక్షిణాయంనం నుంచి ఉత్తరాయణంలోకి పయనించేది కూడా సంక్రాంతి నుంచే. మకర సంక్రాంతి రోజున సూర్యుడు ధనుస్సు రాశి నుంచి మకర రాశిలోకి ప్రవేశిస్తాడు. ఉత్తరాయణం పుణ్యకాలం మొదలవుతుంది. ఈ ఉత్తరాయణాన్ని దేవతలకు సంబంధించిన కాలంగా పరిగణిస్తారు.

అందుకే ఈ కాలాన్ని ఆధ్యాత్మికంగా ఎంతో శుభప్రదంగా పరిగణిస్తారు. ఈరోజు నుంచి వివాహం, గృహప్రవేశం, నామకరణం, కొత్త వ్యాపారం వంటి ఇతర శుభ కార్యాలపై ఉన్న నిషేధం కూడా తొలగిపోతుంది. హిందువుల పండుగలు అన్నీ కానుగతిని బట్టి నిర్ణయించినవే. ఇందులో శాస్త్రీయతో పాటు, బలమైన సందేశం ఉంది. పండగల వైశిష్ట్యం అంతాఇంతా కాదు. ప్రతి పండగ వెనక పరమార్థం ఉంది. వాటిని ఆరించే విధంగా చేస్తున్నవే పండగలు. సంక్రాంతి పండగ తెలుగు వారికి పెద్ద పండగే అయినా...దేశంలోని పలు ప్రాంతాల్లో దీనిని పలు రకాలుగా జరుపు కుంటారు. తెలుగు పంచాంగం ప్రకారం మకర సంక్రాంతి పండుగని సూర్యుడు రాశి మార్పు ఉత్తరాయణం ప్రారంభానికి సూచికగా భావిస్తారు. ఇదే రోజున శ్రీమహావిష్ణువుకు అంకితం చేసిన షట్తిల ఏకాదశి అరుదైన కలయిక ఏర్పడుతోందని చెబుతున్నారు పండితులు. ఈ ప్రత్యేక యోగంలో చేసే పవిత్ర స్నానం, దానధర్మాలు, పూజలు మామూలు రోజులు చేసే పూజాఫలం కంటే అనేక రెట్లు ఎక్కువ పుణ్యాన్ని ఇస్తుందని నమ్ముతారు. షట్తిల ఏకాదశి ఉండటం వల్ల ఈరోజుకు మరింత విశిష్టత, ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఏర్పడింది. తెలుగు రాష్టాల్లో మకర సంక్రాంతి పండుగకి ప్రత్యేకమైన ప్రాముఖ్యత ఉంది. హిందువులు ఈ సంక్రాంతి పండుగని పెద్ద పండుగగా జరుపుకుంటారు. అంతే కాకుండా ఆధ్యాత్మిక శుద్ధి, నూతన శక్తికి సంబంధించిన పండుగగా పరిగణిస్తారు. ఈ పండుగ వేళ పవిత్ర స్నానాలు, దానధర్మాలు, పూజలు, సూర్యారాధన వంటి అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. సూర్యభగవానుడు మకర రాశిలోకి ప్రవేశించి ఉత్తరాయణం ప్రారంభిస్తాడు. అలాగే హిందూ సంప్రదాయం ప్రకారం మకర సంక్రాంతి రోజు చేసే దానధర్మాలు, పుణ్య కార్యాలు, పరిహారాలు ఏడాది పొడవునా సుఖశాంతులు, సిరిసంపదలు, శ్రేయస్సు కలిగిస్తాయని నమ్మకం. ఈ సంక్రాంతి పండుగ రోజు సాధారణంగా ఇరుగు పొరుగు వారికి పసుపు, కుంకుమ, గాజులు, పూలు, పండ్లు ఇస్తారు. సంక్రాంతి పండుగ, మకర సంక్రాంతి పండుగ అందమైన రంగవల్లులకు.. గొబ్బెమ్మలకు.. హరిదాసుల పాటలకు.. బసవన్నల ఆటలకు.. నువ్వుల మిఠాయిలకు.. గాలిపటాలు ఎగరేయడానికి ఇలా ఎన్నో సంబరాలకు ప్రసిద్ధి. ఈ సంక్రాంతి పండుగను పంటల పండుగ అని.. అలాగే మార్పు తీసుకొచ్చే పండుగ అని కూడా అంటారు. అలాగే ఈ పండుగలు అనేవి మన వర్తమాన, భవిష్యత్తులను గుర్తుచేస్తూ.. స్ఫృహతో మలచుకోవాలి అనే విషయాలను గుర్తుచేస్తాయి. అంతే కాకుండా ఈ సంక్రాంతి పండుగ రోజున కలుగుతుంది.పంచభూతాలలో పరమాత్మను దర్శించగలిగి, జ్ఞానమనే చీకటి నుంచి వెలుగు మార్గాన పయనమే సంక్రాంతి సూర్యదేవుడికి ఫలపుష్పాదులను సమర్పించి పూజిస్తారు. సంవత్సరంలో పన్నెండు సంక్రాంతులు వచ్చినా సూర్యుడు మకరరాశిలో ప్రవేశించే కాలం పుణ్యపదమని నమ్మకం.ధనుర్మాసంలో వానలు తగ్గి భూమి పొడిగా ఉంటుంది. ఆవుపేడ కలిపిన నీటిని చల్లి ముగ్గులు పెడితే కంటికి ఇంపుగా ఉండడమే కాకుండా పురుగులు, విష కీటకాలు ఇంట్లోకి రావు. సున్నంతో పెట్టిన ముగ్గులు,

# సంక్రాంతితోనే ఉత్తరాయణం ప్రారంభం !



సూర్య భగవానుడిని నియమ నిష్టలతో భక్తి శ్రద్ధలతో పూజించి నైవేద్యాలు సమర్పించడం వల్ల ప్రత్యక్ష దైవమైన సూర్య భగవానుడి ఆశీస్సులు పుష్కలంగా ఉంటాయని పండితులు చెబుతారు. వేకువజామున లేచి తలంటుకుని స్నానం చేసి సూర్యభగవానుడికి నమస్కరించి అర్ఘ్యం వదలాల్సి ఉంటుంది. అంటే ఈ పండుగ రోజుల్లో స్నానం చేయకపోతే కనుక 7 జన్మల పాటు రోగాల బారిన పడి నిర్ధనుడై జీవిస్తాడని శాస్త్రంలో చెప్పారు. కాబట్టి పవిత్రమైన సూర్య సంక్రమణం సమయంలో స్నానం చేయడం ఎంతో శుభప్రదం. ఈ పండుగ మూడు రోజులు ఎంత పని ఉన్నా ఎలా ఉన్నా స్నానం మాత్రం తప్పకుండా చేసి శుచిగా ఉండాలి.ముఖ్యంగా ఈ

మూడు రోజులు తెల్లవారు జామున నిద్రలేచి సూర్యోదయం వేళ స్నానం చేసి సూర్య నమస్కారం చేస్తే ఎంతో పుణ్యప్రదం. భోగి, సంక్రాంతి, కనుమ, ముక్కనుమ రోజుల్లో ఆచరించే పూజలు, నోములు,బొమ్మల కొలువు ఎంతో ఆనందంతో పాటు సర్వ శుభాలను కలగజేస్తాయని నమ్మకం గడపలు, గొబ్బెమ్మలకు పెట్టిన పసుపు కుంకుమలు ఇంటికి శోభనివ్వడమే కాకుండా పసుపు సూక్ష్మజీవు లను నశింపజేస్తుంది. హరిదాసులు, నందీశ్వరుడినే నాట్యమాడించే గంగిరెద్దుల వారు ఇచ్చినది తీసుకుని సంతృప్తిగా వెళ్లడం దానగుణాన్ని పెంపొందిస్తుంది. క్రాంతి సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చే బంధువులు, సన్నిహితుల కోసం సంప్రదాయ వంటలు తయారు చేస్తారు. సాధారణంగా సంక్రాంతి నైవేద్యాలలో కట్టుపొంగలి, చక్కెర పొంగలి ఉంటాయి. పొంగలిలో ఉపయోగించే పెసరపప్పు, మిరియాలు, జీలకర్ర, అల్లం శ్లేష్మాన్ని పోగొట్టి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి. నెయ్యి శరీరానికి పుష్టిని, ఎముకలకు బలాన్ని ఇస్తుంది. తెల్లవారు జామునే లేవడం, స్నానం, భగవంతుని ప్రార్థించడం, పూజ, నైవేద్యాలు, ఆరోగ్య కారకం. పార్వతి దేవి శివుని భక్తగా పొందడానికి తపస్సు చేసి పూజించి.. పెసరపప్పు, బియ్యం, నెయ్యి కలిపి వండిన పొంగలిని వివేచన చేసినట్లు పురాణ కథనం.

# భారీ పిడకల మాలతో భోగి మంటలు

## కోనసీమ జిల్లా రంగాపురంలో 20వేల పిడకల మాల

## ఊరంతా కలసి ఆనందోత్సాహాలతో భోగి మంటలు

తెలుగువారు జరుపుకునే పెద్ద పండుగల్లో సంక్రాంతి ఒకటి. తెలుగువారు



మూడు రోజుల పాటు ఈ పండుగను జరుపుకుంటారు. ముఖ్యంగా మొదటి రోజు నిర్వహించే భోగి ప్రత్యేకమనే చెప్పుకోవాలి. తెల్లవారుజామునే అభ్యంగ స్నానమాచరించి.. ఆవు పేడతో చేసే పిడకలను భోగి మంటల్లో వేస్తారు. చిన్నా పెద్దా అంతా కలిసి భోగి మంటల చుట్టూ తిరుగుతూ ఆడిపాడుతూ ఉత్సాహంగా గడుపుతారు. ప్రతి ఇంటి ముంగిళ్లలో భోగి మంటలు దర్శనమిస్తాయి. ఇంట్లోని పాత, ఉపయోగంలో లేని వస్తువులను భోగి మంటల్లో వేస్తే శుభం కలుగుతుందని ప్రజలు విశ్వసిస్తారు. ఇదిలా ఉండగా.. భోగి పండుగను పురస్కరించుకుని అంబేడ్కర్ కోనసీమలో రూపొందించిన భారీ భోగి దండ అందరినీ ఆకట్టుకుంటోంది. అమలాపురంలోని రంగాపురం గ్రామస్థులు ఈ భోగి మాలతో సంక్రాంతి ఉత్సవాలను నిర్వహించారు. దాదాపు 20 వేల పిడకలతో 1000 అడుగుల భారీ భోగి దండను తయారు చేశారు గ్రామస్థులు. ఆ ఊళ్లోని విశ్వనాథ రాజు కుటుంబం.. స్థానికులతో కలిసి ఆవు పేడతో 20 రోజుల పాటు శ్రమించి ఈ హారాన్ని తయారు చేసింది. తెలుగు ప్రజల సంస్కృతి సాంప్రదాయాలు తెలియ జేసేందుకు గత ఆరేళ్లుగా భారీ భోగి దండలను గ్రామస్థులు తయారు చేస్తున్నారు. ఆరేళ్ల క్రితం 400 అడుగులతో మొదలైన భోగి దండ తయారీ నేడు 1000 అడుగులకు చేరిందని ఆ ఊరి ప్రజలు వివరించారు.

సుమారు అర కిలోమీటర్ మేర ఉన్న ఈ భారీ భోగి మాలను గ్రామస్థులతో కలిసి విశ్వనాథరాజు కుటుంబ సభ్యులు భోగి మంటలో వేశారు. ఈ మాలను మంటలో వేసేందుకు తరలివచ్చిన వారితో ఈ ఊళ్లో సందడి వాతావరణం నెలకొంది. ప్రస్తుతం.. ఈ భారీ భోగి దండ జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

మరోవైపు.. కాకినాడ జిల్లా పిఠాపురం జై గణెళిశ స్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో 14 వేల ఆవు పిడకలతో భోగిమంట వేశారు. ఆలయం నుంచి మేళ తాళాలు, తప్పెడు గూళ్లు, గంగిరెద్దులు, హరిదాసుల సంకీర్తనలతో కోటగుమ్మం సెంటర్ వద్ద భోగి మంట వేశారు. ఆలయ అర్చకులు మైలవరపు రామకృష్ణ భోగి మంట వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

# ఈ పండ్లను తింటే మీకు అసలు క్యాన్సర్ రాదు..

**ప్రస్తుతం భారతీయులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సవాళ్లల్లో క్యాన్సర్ కూడా ఒకటి. రోజురోజుకీ ఈ వ్యాధి బారిన పడే వారి సంఖ్య పెరుగుతుందనే చెప్పవచ్చు.**

జీవన విధానంలో మార్పులు, ధూమపానం, జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, రేడియేషన్ కు ఎక్కువగా గురవ్వడం, రసాయనాలు కలిగిన



ఆహారాన్ని తీసుకోవడం, జన్యుపరమైన కారణాల వల్ల చాలా మంది ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అలాగే ఈ వ్యాధికి సరైన మందు లేదనే విషయం మనందరికీ తెలిసిందే. కనుక వ్యాధి బారిన పడి బాధపడడానికి బదులుగా ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. ముఖ్యంగా మన ఆహారంలో మార్పులు చేసుకోవడం మరింత అవసరమని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**మామిడి, నేరేడు..**

క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కొన్ని రకాల పండ్లు మనకు ఎంతగానో దోహదపడతాయని వారు చెబుతున్నారు. వీటిని తీసుకోవడం వల్ల క్యాన్సర్ కణాల పెరుగుదల తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తక్కువగా ఉంటాయని వారు తెలియజేస్తున్నారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే పండ్ల గురించి వివరాలను అందిస్తున్నారు. మామిడి పండ్లల్లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల అసాధారణ కణాల పెరుగుదల వేగం తగ్గుతుంది. అలాగే నేరేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో మనకు సహాయపడతాయి. వీటిలో యాంటీ ప్రొలిఫెరేటివ్ లక్షణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి హానికారక కణాల వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి.

**ఉసిరి, మారేడు..**


ఉసిరికాయలను తీసుకోవడం వల్ల కూడా మనం క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. ఉసిరిలో ప్రీక్లినికల్ నమూనాలు ఉంటాయని వీటి సారం క్యాన్సర్ పై ఆశాజనక ప్రభావాలను చూపించదని నిపుణులు చెబుతున్నారు. అలాగే కోకుమ్ అనే పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఈ పండ్లల్లో ఫైటోకెమికల్స్ ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. అదేవిధంగా మారేడు పండ్లు కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ నిరోధక సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని వీటిలో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు కణాలను రక్షించడంలో సహాయపడతాయని తెలియజేస్తున్నారు.

**పనస, వాక్కాయలు..**

అలాగే ఆహారంలో భాగంగా పనస పండ్లను తీసుకోవడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇవి కణాల ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి క్యాన్సర్ ను నిరోధించడంలో ఎంతో దోహదపడతాయి. క్యాన్సర్ ను ఎదుర్కోవడంలో వాక్కాయ పండ్లు కూడా మనకు ఎంతో ఉపయోగపడతాయి. వీటిలో ఉండే రక్షణ సమ్మేళనాలు క్యాన్సర్ మార్పులను నివారించడంలో తోడ్పడతాయి. ఇక మంకీ జాక్ ఫ్రూట్ పండ్లు కూడా క్యాన్సర్ అభివృద్ధిని తగ్గిస్తాయి. ఈ పండ్లు మనలో చాలా మందికి తెలియవు. వీటిలో ఉండే ఫైటోకెమికల్స్ క్యాన్సర్ వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడతాయి. ఈ విధంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల క్యాన్సర్ వ్యాప్తి తగ్గడంతో పాటు క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా తగ్గుతాయి.

# ఢిల్లీలో ఇక ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రంలో అత్యంత పేరు గాంచిన ఆక్స్ లే ప్యూరిఫైడ్ వాటర్ కంపెనీ ఇప్పుడు ఢిల్లీలో కూడా తన అమ్మ కాలను ప్రారంభించబోతుంది. సుమారు 13 సంవత్సరాలుగా తెలంగాణలోని ప్రముఖ నగరాలు, పట్టణాల్లో “అక్స్ లే” తన అమ్మకాలను చేస్తుంది. ఇక తాజాగా ఢిల్లీలో కూడా ఆక్వా ఫీన్ కంపెనీ ఆధ్వర్యంలో తయారు అయ్యే “అక్స్ లే” వాటర్ బాటిల్స్ ను విక్రయించేందుకు ఢిల్లీకి చెందిన ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీతో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి.రావు, ఫ్యూచర్ ఇండియా బివరేజెస్ కంపెనీ ఎం.డి మనిదీప్ సింగ్ ల మధ్య మంగళవారం ఢిల్లీలో జరిగింది. దీనితో తెలంగాణలో అత్యంత ప్రాచుర్యం పొందిన సంస్థ అక్స్ లే వాటర్ ఇక నుంచి ఢిల్లీ నగర వీధుల్లో కూడా ప్రజలు అందుబాటులో ఉండనుందని అక్స్ లే కంపెనీ ఎం.డి ఎన్.వి రావు తెలిపారు. తన వ్యాపార విస్తరణలో భాగంగా ఆక్వా ఫీన్ కంపెనీ ఎం.డి ఎన్.వి రావు ఢిల్లీకి వెళ్లి ఈ ఒప్పందాన్ని చేసుకున్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.